PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 80 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు శుక్రవారం 26 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

వెనెజువెలాను అతలాకుతలం చేసిన జంట భూకంపాలు

ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మోదీ

అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందిస్తామన్న ప్రధాని

వెనెజువెలా

భీకర జంట భూకంపాలు వెనెజువెలా దేశాన్ని అతలాకుతలం చేశాయి. ఈ శతాబ్ద కాలంలోనే అత్యంత శక్తిమంతమైనవిగా నమోదైన ఈ భూకంపాల విధ్వంసంపై భారత ప్రధానమంత్రి మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... విపత్తు బాధితులకు, వెనెజువెలా ప్రభుత్వానికి భారతదేశం తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కష్టకాలంలో వెనెజువెలాకు అవసరమైన అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు.

# ప్రజా రాజధానిలో బాలకృష్ణ కొత్త సినిమా..

## క్లాప్ కొట్టిన మంత్రి లోకేశ్

అమరావతిలో నందమూరి బాలకృష్ణ 112వ సినిమా ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టిన మంత్రి నారా లోకేశ్

ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ

సినిమాతో పాటు క్రియేటర్ ఎకానమీని కూడా ప్రోత్సహిస్తామన్న లోకేశ్

కార్యక్రమంలో మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖుల హాజరు

అమరావతి



## భారత్‌పై తన అభిమానాన్ని చాటుకున్న ఇటలీ ప్రధాని మెలోని

'జార్జియాస్ విజన్' పేరుతో పుస్తకం రాసిన మెలోని

ఢిల్లీ పర్యటన సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా తన పోస్టర్లు చూసి మురిసిపోయానన్న మెలోని

తన ఫొటోలతో స్వాగతం పలికిన భారత్‌కు థాంక్స్ అని వ్యాఖ్య

ఇటలీ



2లో

## 2028 నాటికి ఫస్ట్ ఫేజ్ పూర్తి: అమరావతి బసవతారకం ఆసుపత్రి సైట్‌లో బాలకృష్ణ

ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన బాలయ్య

నిర్మాణ పనులు చాలా వేగంగా సాగుతున్నాయని వెల్లడి

లాభాపేక్ష లేకుండా క్యాన్సర్ బాధితులకు సేవ చేయడమే లక్ష్యమన్న బాలయ్య

అమరావతి



అమరావతిలో బసవతారకం ఇండో-అమెరికన్ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆసుపత్రి పనులను హిందూపూర్ ఎమ్మెల్యే, ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణ ఈరోజు క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. సైట్ ఇంజనీర్లతో కలిసి ల్యాండ్ మ్యాప్స్, కన్‌స్ట్రక్షన్ డిజైన్లను రివ్యూ చేసిన బాలయ్య.. ఆసుపత్రి టైమ్‌లైన్‌కు సంబంధించిన కీలక విషయాలను వెల్లడించారు. అమరావతిలో

2లో

## హొసపేటలో అరుదైన దృశ్యం..

### ఒకే వేదికపై సీఎంలు చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్

### హొసపేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవం

హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

పాల్గొన్న కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్

2024 వరదల్లో దెబ్బతిన్న గేట్ల స్థానంలో రూ.51 కోట్లతో నూతన నిర్మాణం

ప్రారంభోత్సవానికి ముందు మర్యాదపూర్వకంగా సమావేశమైన నేతలు



2లో

## ఉద్యోగులకు భారీ భరోసా.. ఉచిత బీమా, పీఆర్సీపైనా సీఎం హామీ

రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా

14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూలు

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు

ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు

విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు

పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం

తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్

2లో

## వైసీపీలోని కాపు నేతలపై సోము వీర్రాజు విమర్శలు

కాపులకు టీడీపీ సముచిత గౌరవం ఇస్తోందన్న వీర్రాజు

కాపులను వైసీపీ ఓటు బ్యాంకుగా చూస్తోందని మండిపాటు

జగన్ పాలనలో కాపులకు జరిగిన అన్యాయం అందరికీ తెలుసని వ్యాఖ్య

రాజమండ్రి



2లో

## వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి

971 మందికి పైగా గాయాలు

7.2, 7.5 తీవ్రతలతో వరుస ప్రకంపనలు

లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం

అనేక భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలు

ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం

పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక



2లో

## కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు అన్యాయం: వైఎస్ జగన్

డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని జగన్ ఆరోపణ

దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన

రుణాలపై వడ్డీ రాయితీ హామీని విస్మరించడం వల్ల మహిళలకు రూ.6 వేల కోట్లు నష్టం

వైసీపీ హయాంలో వడ్డీ రాయితీ కింద రూ.4,969 కోట్లు చెల్లించామని వెల్లడి

ప్రస్తుత పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శ

తాడేపల్లి



2లో

# ఒకే వేదికపై సీఎంలు చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్

కర్ణాటక/హోసపేట

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్ణాటకలోని హోసపేటకు చేరుకున్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు రూ.51 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముందు హోసపేటలోని ఐఆర్‌బీ అతిథి గృహంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్, సీఆర్ పాటిల్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు. అనంతరం నేతలందరూ కలిసి ప్రాజెక్టు కొత్త గేట్లను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

2024లో వచ్చిన భారీ వరదలకు తుంగభద్ర డ్యామ్ 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. అప్పట్లో ప్రత్యామ్నాయంగా స్టాప్ లాక్ గేటును అమర్చారు. అయితే, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకు శాశ్వత పరిష్కారంగా కొత్త గేట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి అయిన రూ.51 కోట్ల వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భరించాయి. ఈ గేట్ల ప్రారంభం అనంతరం జరగనున్న బహిరంగ సభలో నేతలు ప్రసంగించనున్నారు.

## ప్రజా రాజధానిలో బాలకృష్ణ కొత్త సినిమా.. క్లాప్ కొట్టిన మంత్రి లోకేశ్

ప్రజా రాజధాని అమరావతిలో సినీ సందడి నెలకొంది. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 112వ చిత్రం నేడు వెలగపూడిలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. బాలకృష్ణ కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఏపీలో సినీ పరిశ్రమను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. సినిమాతో పాటు క్రియేటర్ ఎకానమీని కూడా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అమరావతిలో సినిమా ప్రారంభోత్సవం జరగడం అదృష్టంగా భావిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని సినిమాలు ఇక్కడి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నా" అని అన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు 'ముద్దుల మావయ్య జై బాలయ్య'కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ వేడుకలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, దర్శకుడు కొరటాల శివ, నిర్మాతలు దగ్గుబాటి సురేశ్, చెరుకూరి సుధాకర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ఎంఎస్ రాజు తదితర సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజా రాజధానిలో భారీ సినిమా ప్రారంభోత్సవం జరగడం ఇదే తొలిసారి.

## ఉచిత బీమా, పీఆర్సీపైనా సీఎం హామీ

రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 14 బ్యాంకులతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా ఒప్పందాలపై సంతకాలు చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ప్రభుత్వం కోసం కష్టపడే ఉద్యోగుల భద్రతను కాపాడటం తమ బాధ్యత అని చెప్పారు. ఉద్యోగులు అడగక ముందే ప్రభుత్వం ముందడుగు వేసి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా బీమా ప్రయోజనాలు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా కింద ఉద్యోగులకు రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్ల వరకు కవరేజీ లభిస్తుందని తెలిపారు. విమాన ప్రమాదాల సందర్భంలో బ్యాంకులు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు బీమా రక్షణ అందిస్తాయని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉద్యోగులందరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ స్పష్టం చేశారు. పీఆర్సీ విషయంలో ఇచ్చిన హామీని కూడా తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఉద్యోగుల నమ్మకమే ప్రభుత్వానికి బలమని, ప్రభుత్వాలు మారినా ఉద్యోగ వ్యవస్థ శాశ్వతమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండేదని విమర్శించిన సీఎం విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా తొలి రోజే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా ఉద్యోగులు ప్రతిరోజూ అదనంగా గంట పనిచేయాలని కోరారు. వచ్చే అదనపు ఆదాయాన్ని ఉద్యోగుల సంక్షేమానికే వినియోగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాజకీయ అంశాలపైనా స్పందించిన సీఎం తాను "గుంపు మేస్త్రీ"నని, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే తన బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.

## 2028 నాటికి ఫస్ట్ ఫేజ్ పూర్తి:

### అమరావతి బసవతారకం ఆసుపత్రి సైట్‌లో బాలకృష్ణ

క్యాన్సర్ పేషెంట్లకు వరంగా మారబోతున్న ఈ మెగా ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రస్తుతం చాలా వేగంగా సాగుతున్నాయని బాలకృష్ణ తెలిపారు. వచ్చే నెల పుట్టింగ్ పనులు మొదలవుతాయని చెప్పారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేసేందుకు వర్కర్లు పగలూ రాత్రి షిఫ్టుల్లో కష్టపడుతున్నారని తెలిపారు. అయితే, వర్షాకాలం కారణంగా పనులు కొంత నెమ్మదించే అవకాశం ఉందని చెప్పారు.

హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిని మరింత విస్తరిస్తున్నామని... అదే క్రమంలో ఏపీ రాజధానిలోనూ అధునాతన వైద్యం అందించడమే తమ లక్ష్యమని బాలయ్య స్పష్టం చేశారు. అమరావతి ప్రాజెక్టుకు సంబంధించి 2028 నాటికి మొదటి దశ నిర్మాణ పనులు పూర్తై, రోగులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కేవలం క్యాన్సర్ బాధితులకు ప్రపంచ స్థాయి సేవ చేయాలనే ఏకైక పవిత్ర ధ్యేయంతోనే ఈ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు ప్రకటించారు.

## వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి

వెనిజులా

వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి.

రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది.

భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

# వైసీపీలోని కాపు నేతలపై సోము వీర్రాజు విమర్శలు

కాపు సామాజికవర్గానికి టీడీపీ సముచిత గౌరవం ఇస్తూ రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పిస్తుంటే... వైసీపీ మాత్రం వారిని కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో కాపులకు జరిగిన అన్యాయం ఏంటో, వారికి దక్కిన గౌరవం ఎంతో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసంటూ చురకలంటించారు. ప్రతి చిన్న రాజకీయ అవసరానికి కాపులను అస్త్రంగా వాడుకునే సంప్రదాయాన్ని వైసీపీ ఇకనైనా మానుకోవాలని వీర్రాజు హితవు పలికారు. వైసీపీలో ఉన్న కాపు నేతలకు అన్ని విషయాలు తెలిసినప్పటికీ... ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

## కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు అన్యాయం: వైఎస్ జగన్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు గురువారం ట్విట్టర్ వేదికగా ఆయన స్పందించారు. డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తే వారికి ఆర్థిక స్వావలంబన కలగడమే కాకుండా, ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంటుందని జగన్ పేర్కొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోలో స్వయం సహాయక గ్రూపు రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని జగన్ విమర్శించారు. ఈ హామీని అమలు చేయకపోవడం వల్ల మహిళలు ఏటా రూ.3 వేల కోట్ల చొప్పున రెండేళ్లకు రూ.6 వేల కోట్ల ప్రయోజనాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తమ హయాంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ కింద రూ.4,969 కోట్లు చెల్లించామని, ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా ఆర్థికంగా అండగా నిలిచామని జగన్ గుర్తుచేశారు. పెంచిన రుణ పరిమితి సంగతి అటుంచి, ప్రస్తుతం ఉన్న వడ్డీ రాయితీ పథకానికి కూడా మద్దతు ఇవ్వకుండా కూటమి సర్కార్ నిర్వీర్యం చేసిందని ఆయన మండిపడ్డారు.

## భారత్‌పై తన అభిమానాన్ని చాటుకున్న ఇటలీ ప్రధాని మెలోని

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి భారత్‌పై ఉన్న ప్రత్యేక అభిమానం మరోసారి అంతర్జాతీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ప్రధాని మోదీ ఆమెకు 'మెలోడీ' చాక్లెట్లు కానుకగా ఇచ్చిన విజువల్స్ ఆల్రెడీ సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా... తాజాగా ఆమె రాసిన సరికొత్త పుస్తకం 'జార్జియాస్ విజన్'లో భారత్ పర్యటన తాలూకు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఢిల్లీ పర్యటనలో తనకు లభించిన గ్రాండ్ వెల్‌కమ్ గురించి రాస్తూ... రోడ్డుకు ఇరువైపులా తన భారీ పోస్టర్లను చూసి మురిసిపోయానని మెలోని పేర్కొన్నారు. ఆ సమయంలో తన పక్కనే ఉన్న ఇటలీ ఉప ప్రధాని ఆంటోనియో తజని.. "ఈ క్రేజ్ చూస్తుంటే మీరు గనుక ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తే కనీసం 10 లక్షల మెజారిటీతో గెలుస్తారు" అంటూ సరదాగా చమత్కరించిన విషయాన్ని వెల్లడించారు. 2023లో రైసినా డైలాగ్, జీ20 సదస్సుల కోసం రెండుసార్లు భారత్‌లో పర్యటించిన మెలోని.. "అడుగడుగునా నా ఫొటోలతో స్వాగతం పలికిన భారత్‌కు థాంక్స్" అంటూ మన దేశంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

## ప్రస్తుత రాజకీయాలు దిగజారిపోయాయి: కిరణ్ కుమార్ రెడ్డి

**రాజకీయాలు వ్యక్తిగత విమర్శలుగా మారిపోయాయన్న కిరణ్ కుమార్ రెడ్డి**

**సిద్ధాంతాలను పక్కనబెట్టి ఒకరినొకరు కించపరుచుకుంటున్నారని విమర్శ**

**టీవీ డిబేట్లను కుటుంబంతో కలిసి చూసే పరిస్థితి లేదని వ్యాఖ్య**

**తిరుపతి జిల్లా**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నేటి రాజకీయాల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు పర్యటనలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పొలిటికల్ ట్రెండ్, టీవీ డిబేట్లు, సోషల్ మీడియా ట్రోలింగ్ సంస్కృతిపై తన మనసులోని ఆవేదనను బయటపెట్టారు. ఒకప్పుడు రాజకీయాలు పాలసీ మేకింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేవని, ఇప్పుడు కేవలం వ్యక్తిగత విమర్శలుగా మారిపోయాయని చెప్పారు.

సమాజంలో మిగిలిన ప్రొఫెషన్స్‌తో పోలిస్తే రాజకీయాల్లో విలువలు దారుణంగా పడిపోతున్నాయని కిరణ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "డాక్టర్లు, న్యాయవాదులు వంటి వృత్తుల్లో ఉన్నవారు కోర్టుల్లోనో, బయటో ఎంత వాదించుకున్నా ఒకరినొకరు వ్యక్తిగతంగా గౌరవించుకుంటారు. అవసరమైనప్పుడు పరస్పరం మద్దతు ఇచ్చుకుంటారు. కానీ, రాజకీయాల్లో మాత్రం సీన్ రివర్స్ అయింది. సిద్ధాంతాలు పక్కనబెట్టి ఒకరినొకరు కించపరుచుకుంటూ వ్యక్తిగత దూషణలకు దిగడం ఎక్కువవుతోంది" అని విమర్శించారు.

ప్రస్తుత మీడియా కల్చర్‌పై కూడా మాజీ సీఎం గట్టిగానే కౌంటర్ వేశారు. "ఇప్పుడు వస్తున్న టీవీ డిబేట్లను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చుని చూసే పరిస్థితి అస్సలు లేదు. ఆ చర్చల్లో వాడే భాష, అరచుకునే విధానం చూస్తే.. అసలు టీవీనే ఆఫ్ చేసేయాలనే అంతటి విరక్తి కలుగుతోంది" అని పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసభ్య పదజాలం, ట్రోలింగ్ సంస్కృతి ఏమాత్రం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

రాజకీయాలు అంటే ప్రజలకు సంబంధించినవని, అక్కడ వ్యక్తిగత అజెండాలకు తావుండకూడదని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న గ్రౌండ్ లెవెల్ సమస్యలపై అసెంబ్లీల్లో, బయట చర్చలు జరగాలే తప్ప.. వ్యక్తిగత ఆరోపణలతో రాజకీయాల స్థాయిని దిగజార్చవద్దని లీడర్లకు సూచించారు. నాయకుల మధ్య పరస్పర గౌరవం లేకపోవడం వల్లే పబ్లిక్‌లో రాజకీయ విలువల గ్రాఫ్ క్షీణిస్తోందని హెచ్చరించారు.

# కూటమి పాలనలో గ్రామీణ రహదారులకు కొత్త ఊపు..

# రూ.2.50 కోట్ల రూపాయల రోడ్డు ప్రారంభోత్సవం.

## నాబార్డ్ నిధులతో ముప్పాళ్ళ-ఏటూరు రహదారి ప్రారంభం.. చింతలపాడులో పాల్గొన్న ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య






నందిగామ /ముప్పాళ్ళ/ఏటూరు,(కింగ్ )

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నాబార్డ్ నిధుల ద్వారా రూ. 2.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ముప్పాళ్ళ-ఏటూరు బీటీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. చింతలపాడు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాలను మెరుగుపర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముప్పాళ్ళ ▪ ఏటూరు రహదారిలో కి.మీ. 5.700 నుండి 11.000 వరకు మెరుగుదల పనులు చేపట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. నాణ్యమైన రహదారులు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడటమే కాకుండా గ్రామాలను మరింత ప్రగతి పథంలో నడిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నేడు శ్రీ సత్యసాయి లక్ష గృహ దివ్యనామ సంకీర్తనా మహాయజ్ఞం

## భక్తులు పాల్గొని శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులు పొందండి

## శ్రీ సత్యసాయి సేవా సమితి తిరుపతి







తిరుపతి న్యూస్ బ్యూరో ,(కింగ్ )

అత్యంత పవిత్రమైన మహిమగల పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా గారికి తిరుపతిలో నేడు శ్రీ సత్యసాయి బాబా లక్ష గృహ దివ్యనామ సంకీర్తనా మహాయజ్ఞం కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించ బడును అని తిరుపతి సత్యసాయి నగర్ లో గల శ్రీ సత్యసాయి సేవా సమితి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష ఇళ్ళ ల్లో ప్రత్యేక శ్రీ సత్యసాయి బాబా భజన కార్యక్రమం నిర్వహించబడును అని తెలిపారు. నేడు సాయంత్రం 6-30 నుండి 8 గంటల వరకు శ్రీ సత్యసాయి లక్ష గృహ దివ్యనామా సంకీర్తనా మహాయజ్ఞం కార్యక్రమం తిరుపతి నగరంలో లక్ష్మీపురం , శ్రీ మణి టవర్స్ సెకండ్ ఫ్లోర్ లో గల జి. అశోక్ కుమార్ గృహంలో శ్రీ సత్యసాయి బాబా భజన కార్యక్రమం నిర్వహించబడును . ఈ పవిత్రమైన శ్రీ సత్యసాయి బాబా లక్ష గృహ దీవ్యనామ సంకీర్తనా మహాయజ్ఞం లో భక్తులు పాల్గొని శ్రీ సత్యసాయి బాబా దివ్య ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించండి శ్రీ సత్యసాయి బాబా అనుగ్రహం ఆశీస్సులు పొంది చల్లగా ఉండాలని కోరుతూ అందరికీ ఆ సత్యసాయి బాబా చల్లని దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు తిరుపతి శ్రీ సత్యసాయి సేవా సమితి వారు తెలియజేశారు.

# వస్త్ర ప్రపంచంలోనే నెంబర్ వన్ రామ్ రాజ్ కాటన్..

# మదనపల్లిలో ఘనంగా 53వ రామ్ రాజ్ కాటన్ షోరూం ప్రారంభం.

## ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు..






మదనపల్లి ,(కింగ్ )

వస్త్ర ప్రపంచంలోనే దేశంలో ఎంతోమంది ప్రజల మన్ననలను పొందుతున్న రారాజు " రామ్ రాజ్ కాటన్" అని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు కొనియాడారు. గురువారం మదనపల్లి పట్టణంలోని నీరుగట్టువారిపల్లిలో రామ్ రాజ్ కాటన్ షోరూం 53వ బ్రాంచ్ ను ఎంతో ఘనంగా ప్రారంభించారు. రామ్ రాజ్ కాటన్ వస్త్ర దుకాణ యజమానులు కె.ఆర్ నాగరాజన్ ఎంతో ఉన్నత ఆశయంతో, కొత్తగా జిల్లాగా ఏర్పడిన మదనపల్లిలో షోరూంను ప్రారంభించడం సంతోషమని చినబాబు ప్రశంసించారు. గతంలో రామ్ రాజ్ కాటన్ వస్త్రాలు కొనాలంటే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, నెల్లూరు పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు మదనపల్లిలో ప్రారంభించడం వల్ల ఈ ప్రాంత రాజకీయ నాయకులు, వ్యాపారులు, విద్యార్థులు, యువకులకు సౌకర్యం కలిగిందని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన బట్టలు అందుబాటులోకి తీసుకొచ్చిన రామ్ రాజ్ కాటన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు మహబూబ్ ఖాన్, గుండ్లపల్లి ప్రభాకర్,శ్యామ్, మల్లికార్జున సిల్క్స్ యజమాని వెంకటేష్, కృష్ణమూర్తి, వేణు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

## జూలై 1న 46,148 మంది బ్రాహ్మణ పింఛనుదారులకు

# రూ.21.20 కోట్ల పింఛన్ల పంపిణీ

## టిటిడి బోర్డు సభ్యులు, తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి



(పెమ్మా మల్లికార్జున) బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, యువ నాయకులు నారా లోకేష్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని ప్రముఖ వ్యాపార దిగ్గజం డాలర్స్ గ్రూప్స్ అధినేత, టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇటీవల జారీ చేసిన జీవో నెం.63 ద్వారా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఆర్థికంగా బలహీన వర్గాల (జుబెూ) శాఖ నుండి రెవెన్యూ (దేవాదాయ) శాఖ పరిధిలోకి తీసుకువచ్చినట్లు టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,148 మంది లబ్ధిదారులకు జూలై 1, 2026న రూ.2,120.69 లక్షలు (రూ.21.20 కోట్లు) పింఛన్ల రూపంలో అందజేయనున్నట్లు టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెల్లడించారు.




ఈ పింఛన్లలో వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లు, ట్రాన్స్‌జెండర్ పింఛన్లు, కళాకారుల పింఛన్లు, సైనిక్ వెల్ఫేర్ పింఛన్లు, హెచ్‌ఐవీ బాధితులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, తలసేమియా, హీమోఫీలియా, అవయవ మార్పిడి పొందిన వారు, పక్షవాతం బాధితులు తదితర వివిధ వర్గాల లబ్ధిదారులు ఉన్నారని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. పథకం వారీగా చూస్తే వృద్ధాప్య పింఛన్లు ▪ 28,976 మందికి రూ.12.49 కోట్లు, వితంతు పింఛన్లు ▪ 10,043 మందికి రూ.4.43 కోట్లు, దివ్యాంగుల పింఛన్లు ▪ 5,111 మందికి రూ.3.20 కోట్లు, ఒంటరి మహిళల పింఛన్లు ▪ 1,550 మందికి రూ.66.56 లక్షలు ఇతర ప్రత్యేక వర్గాలకు కూడా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన మేర పింఛన్లు అందజేస్తున్నట్లు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ వద్ద ఇప్పటికే ఉన్న రూ.165.56 లక్షలతో పాటు, మిగిలిన రూ.1,955.13 లక్షలను విడుదల చేయడానికి ఆర్థిక శాఖ ప్రత్యేక అనుమతులు జారీ చేసిందని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెల్లడించారు.

జిల్లాల వారీగా తూర్పు గోదావరి, విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు, శ్రీకాకుళం, కోనసీమ, కాకినాడ తదితర జిల్లాల్లో అధిక సంఖ్యలో బ్రాహ్మణ పింఛనుదారులు లబ్ధి పొందుతున్నారని టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి చెప్పారు.

తుడా చైర్మెన్, టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను జీవో నెం.63 ద్వారా రెవెన్యూ (దేవాదాయ) శాఖ పరిధిలోకి తీసుకురావడం బ్రాహ్మణ సంక్షేమానికి ఒక కీలక నిర్ణయం. గతంలో కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల సామాజిక భద్రతా పింఛన్లు అందజేయబడుతున్నప్పటికీ, దేవాదాయ శాఖలో బ్రాహ్మణ కార్పొరేషన్ విలీనమైన అనంతరం తొలిసారిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు

జూలై 1, 2026న రాష్ట్రవ్యాప్తంగా 46,148 మంది బ్రాహ్మణ లబ్ధిదారులకు రూ.21.20 కోట్ల పింఛన్లను బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేయనున్నాము. ఇందుకు అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతులు జారీ చేసింది. సనాతన ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న బ్రాహ్మణ సమాజానికి అండగా నిలవాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, యువ నాయకులు నారా లోకేష్ మార్గదర్శకత్వంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాలకు మరింత బలోపేతం లభించింది. భవిష్యత్తులో కూడా బ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థిక భద్రత, సామాజిక అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి పనిచేస్తున్నారు అని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు చేరేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ కిశోరం టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక చర్యలు చేపట్టారని ఈ సందర్భంగా పూజారులు వేద ఆశీర్వాదం చేసి వారి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు అందించారు అని వారికి శ్రీవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు వ్యాపార దిగ్గజం డాలర్స్ గ్రూప్స్ అధినేత టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

# చరిత్ర కలిగిన-బిటి కళాశాలను కాపాడుకుందాం..

## తొలగించిన కోర్సులను వెంటనే పునరుద్ధరించాలి..

## ఎరాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ కాలేజీ భవిష్యత్తును నాశనం..

## బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ ఆగ్రహం..



మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి పట్టణంలో ఎంతో చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన బి.టి. కాలేజీని (బిసెంట్ థియోసాఫికల్ కాలేజ్ ) గత వైభవాన్ని గుర్తుచేసేలా అభివృద్ధి చేయాలని, రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ విద్యాసంస్థను వాడుకోవడం మానుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పునీత్ కుమార్ మాట్లాడుతూ కాలేజీ దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బి.టి. కాలేజీని ప్రభుత్వ కాలేజీగా మారుస్తున్నట్లు జీవో విడుదల చేసి, సంబరాలు చేసుకున్నారే తప్ప నేటికీ ఆ జీవో అమలు కాలేదు. ప్రస్తుతం ఈ కాలేజీ అసలు ప్రభుత్వ ఆధీనంలో ఉందా లేదా ఎయిడెడ్ పరిధిలో ఉందా అనే కనీస స్పష్టత లేకుండాపోయింది,విద్యార్థులకు అన్యాయం తీవ్ర అన్యాయం జరిగింది.గత ప్రభుత్వ హయాంలో ఈ కాలేజీ నుండి అనేక కీలకమైన విద్యా కోర్సులను తొలగించారు. దీనివల్ల స్థానిక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. తొలగించిన అన్ని కోర్సులను తక్షణమే పునరుద్ధరించాలి,ఎన్నికల సమయంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బి.టి. కాలేజీని యూనివర్సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా కాలేజీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.మదనపల్లిలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ఉంది, కానీ అబ్బాయిల చదువుల కోసం ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా లేదు. అబ్బాయిలకు ఉన్న ఏకైక దిక్కు బి.టి. కాలేజీ మాత్రమే. అలాంటి కాలేజీని సరైన నిర్వహణ లేకుండా నిర్లక్ష్యం చేయడం అన్యాయం అని ఆవేదన చెందరు."అన్ని రాజకీయ పార్టీలు బి.టి. కాలేజీని కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుకుంటున్నారు తప్ప, కాలేజీ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తొలగించిన అన్ని కోర్సులను తిరిగి ప్రవేశపెట్టాలి. కాలేజీకి పూర్వ వైభవాన్ని, ఖ్యాతిని తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలి" అని పునీత్ కుమార్ హెచ్చరించారు. లేనిపక్షంలో విద్యార్థులు, యువతతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

# "వామ్మో పులి"

**కొత్తగాండ్లపల్లి - పాండవుల బండ ప్రాంతంలో..**

**పులి సంచారం నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తత సూచనలు..**

**పులి సంచార ప్రాంతంలో పర్యటించిన అటవీ శాఖ అధికారులు..**

**మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, టిడిపి నేత సూదిళ్ల సుధాకర్, వెంకటేష్.**

మదనపల్లి ,(కింగ్ )

అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, పోతబోలు గ్రామపంచాయతీ పరిధిలోని (లోకల్ అథారిటీ) కొత్తగాండ్లపల్లి పాండవుల బండ., పుదు కోట.,కొత్త గాండ్లపల్లె. తదితర సమీప ప్రాంతాల్లో పులి సంచారం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది.







స్థానిక టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, సూదిళ్ళ సుధాకర్. వెంకటేష్, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి సంఘటనా ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ ఎలాంటి అనుమానాస్పద కదలికలు లేదా పులి ఆనవాళ్లు కనిపించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం అత్యవసర సంప్రదింపు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచారు.ఇటీవల కొత్తగాండ్లపల్లి సమీపంలోని పొలాల్లో అనుమానాస్పద అడుగుజాడలు కనిపించడంతో రైతులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు వాటిని పరిశీలించి పులి అడుగుజాడలుగా అనుమానిస్తున్నారు. పూర్తి నిర్ధారణ కోసం నిపుణుల బృందాన్ని రంగంలోకి దింపడంతో పాటు కెమెరా ట్రాప్‌ల ఏర్పాటు చర్యలు చేపట్టారు.ఈ విషయాన్ని తెలుసుకున్న మదనపల్లి తహసీల్దార్ మాధవి అక్కడ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. పులి సంచారం వార్తతో పోతబోలు, సీటీఎం, కొత్తవారిపల్లి పరిసర గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ప్రజల, గొర్రెల మేపరులకు సూచనలు, జాగ్రత్తలు..

ఒంటరిగా అడవి ప్రాంతాలు లేదా పొలాలకు వెళ్లవద్దు.

రాత్రి వేళల్లో బయట సంచారం తగ్గించండి. గుంపులుగా మాత్రమే బయటకు వెళ్లండి.పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు.పులి ఆనవాళ్లు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి.పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించండి.గతంలో కూడా పొన్నేటిపాలెం, చిప్పిలి సమీప ప్రాంతాల్లో పులి సంచారం నమోదైన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యం అని అధికారులు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు.

# చిత్తూరు బస్టాండ్ లో శివాజీ విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటాం..

**వీఆర్పీఎస్, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ హెచ్చరిక..**

**-శివాజీ విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని స్పష్టం..**

**వాల్మీకి విగ్రహం వెనుక మరో విగ్రహం ఏర్పాటు చేయడం కూటమి కుట్ర..**

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన...**

**ప్రత్యక్ష ఉద్యమాలు, న్యాయపోరాటానికి సిద్ధమని వెల్లడి..**

మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి పట్టణం,చిత్తూరు బస్టాండ్ సమీపంలోని బహుద బ్రిడ్జి పైన శివాజీ విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటామని వీఆర్పీఎస్ రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు వారు పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలియజేశారు.ఇంటి ముందు చిన్నపాటి కాలువలను, రోడ్లను ఆక్రమించినా అందరికంటే ముందుగా ప్రత్యక్షమయ్యే మున్సిపల్ అధికారులు.. ఏకంగా ప్రధాన బాహుదా కాలువలో పారుతున్న జలధారను అడ్డుకొనే విధంగా విగ్రహం ఏర్పాటు చేయడం. ఇందుకు ఇరిగేషన్ మున్సిపల్ రెవెన్యూ మౌనదీక్ష తరహాలో చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటి.బాహుదా ప్రాంతంలో మహర్షి వాల్మీకి విగ్రహం వెనుక విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వీఆర్‌పీఎస్ (వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి), రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ నాయకులు హెచ్చరించారు. సంబంధిత ఉన్నతస్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిలిపివేయకపోతే విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటామని స్పష్టం





చేశారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశ చరిత్రలో గొప్ప యోధుడని, ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. అయితే ఇప్పటికే ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహం వెనుక భాగంలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వాల్మీకి మహర్షి ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజాభిప్రాయం, స్థల అనుమతులు, సంబంధిత నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం వెనుక రాజకీయ కూటమి కుట్ర దాగి ఉందని ఆరోపించారు.ఈ అంశంపై ఇప్పటికే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదును అధికారులు నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. వాల్మీకి సమాజ భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా చేపడుతున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం కూడా సాగిస్తామని హెచ్చరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి వివాదాస్పద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వీఆర్‌పీఎస్, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ ప్రతినిధులు కోరారు.

# జనసేన కమిటీ సభ్యురాలుగా ప్రభావతి.



బి.కొత్తకోట ,(కింగ్ )

జనసేన రాజంపేట పార్లమెంటు అబ్జర్వర్ల కమిటీలో తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఏ ప్రభావతి జనసేన రాజంపేట పార్లమెంటు కమిటీ సమాచార సేకరణ ఈ సభ్యురాలుగా నియమతులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఏ ప్రభావతి మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం చేస్తానని ఆమె తెలిపారు. ఈమె నియమకం పట్ల నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రభావతి తెలిపారు.

# మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఘనంగా..

**అల్యూమిని మీట్ కార్యక్రమం నిర్వహణ..**

**ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్.**

మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎం.బి.ఏ) విభాగం ఆధ్వర్యంలో, మిట్స్ అల్యూమిని రిలేషన్స్ సెల్ సహకారంతో అల్యూమిని మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన








రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ హాజరై ప్రసంగించారు. విద్యాసంస్థల అభివృద్ధి, ప్రతిష్ఠ, సమాజంలో వాటి గుర్తింపును పెంపొందించడంలో పూర్వ విద్యార్థులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అల్యూమిని నెట్‌వర్క్ ద్వారా ప్రస్తుత విద్యార్థులకు పరిశ్రమల అవసరాలపై అవగాహన, కెరీర్ మార్గదర్శకత్వం, ఇంటర్న్‌షిప్‌లు,ఉపాధి అవకాశాలు మరింత విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల విజయాలే విద్యాసంస్థలకు నిజమైన గుర్తింపని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యా ప్రతిభతో పాటు కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా పెంపొందించుకుని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి మాట్లాడుతూ, విద్యాసంస్థ,పూర్వ విద్యార్థుల మధ్య బలమైన అనుబంధం సంస్థ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అల్యూమ్ని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి. నాగశ్వేత మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు మెంటరింగ్, గెస్ట్ లెక్చర్లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్లు, పరిశ్రమల అనుసంధాన కార్యక్రమాలు మరియు కెరీర్ మార్గదర్శకత్వంలో చురుకుగా పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని కోరారు. అల్యూమిని నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి విద్యార్థుల వృత్తి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జి. అనిల్ దత్, దుర్గా చప్పల, అజయ్ నక్కల, శ్రవంతి. ఎస్ లు తమ వృత్తి ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, పరిశ్రమలలో ఉన్న అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు,ఉద్యోగ రంగంలో విజయానికి అవసరమైన అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. అలాగే భవిష్యత్తులో ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ మార్గదర్శకత్వం, పరిశ్రమల పరిచయాలు, ప్లేస్‌మెంట్ అవకాశాల కల్పనలో తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల ఉపాధి అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి, మెంటరింగ్ కార్యక్రమాలు, భవిష్యత్ సహకార అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. 2007 నుండి 2025 వరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని తమ విద్యా జీవితంలోని మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ, ప్రస్తుత విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా విషయంలో ఏకం అవ్వాలి..

**మదనపల్లిలో ఎస్సీ క్రైస్తవుల ఆత్మగౌరవ సభ జయప్రదం.**

**హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్..**

**బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు.**

మదనపల్లి ,(కింగ్ )

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విషయంలో అందరూ ఏకం కావాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్ సూచించారు. మదనపల్లి కమ్యూనిటీ హాల్ నందు ఎస్సీ క్రైస్తవుల ఆత్మగౌరవ సభ బహుజన సేన 3 వ వార్షికోత్సవాన్ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఐఏఎస్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ









దళిత క్రైస్తవులు ఏకమవ్వాలని తెలియజేశారు.

రాజ్యాంగ వ్యతిరేక శక్తులను

రెండు తెలుగు రాష్ట్రాల్లో అనిశ్చిత స్థితి దళిత క్రైస్తవ సమాజంలో ఏర్పడిందని,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, రాజ్యాంగ హక్కులు వర్తించేలా మన పోరాటం ముందుకు సాగాలని తెలియజేశారు.1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని,కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బాలకృష్ణన్ కమిటీ నివేదిక రాకుండా తీర్పు ఇవ్వడం అహేతుకమని, క్రిస్టియన్ సమాజాన్ని అవమానించడమేనని తెలియజేశారు.రాజ్యాంగంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉండాలే కానీ వ్యక్తిగత అజెండాను జడ్జిమెంట్లో చూపించడం బాధాకరమని ఆవేదన చెందారు.శ్రీ చందు మాట్లాడుతూ దళిత క్రిషియన్లకు ఎస్సీ హోదా కలిపించక పోతే భవిషత్తులో అన్ని వర్గాలను కూడగట్టి ఉద్యమం కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పీటీఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు రాజ్యాంగ బద్ధ పదవిలో వుండి క్రిస్టియన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రఘురాం కృష్ణంరాజు పై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం, అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వై రవి మాదిగ,సిపిఐ కృష్ణప్ప,క్రిస్టియన్ పాస్టర్స్ భక్త,అబ్రహామ్,న్యాషి,డేవిడ్ రాజు,మీరాకుమారి, రతీష్,ఏఎంసీ రవీంద్ర, బహుజన సేన నాయకులు వి.భాను ప్రకాష్,యం .వెంకటేష్,హరి,రెడ్డి శేఖర్,కుప్పం సతీష్,గోవిందు,మనీ ప్రకాష్,అశోక్,శ్యామ్, పెద్దయెత్తున యువతి యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో యథేచ్ఛగా మానవహక్కుల ఉల్లంఘన..

## కార్పొరేట్లకు దోచిపెడుతున్న సహజ వనరులు..

## మృతి చెందిన కార్మికులకు పరిహారం చెల్లించాలి..

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి..

మదనపల్లి ,(కింగ్ )

కూటమి ప్రభుత్వ పాలనలో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోందని, ప్రశ్నించే గొంతులను అదిమివేసే నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి ఆరోపించారు. గురువారం సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రమాదేవి మాట్లాడుతూ



కూటమిపాలనలో పౌరహక్కులు దారుణంగా క్షీణిస్తున్నాయన్నారు. ఇటీవల కృష్ణలంకలో జరిగిన పరిణామాల దృష్ట్యా సిఐ నాగరాజును అరెస్టు చేసిన సిట్ బృందం ఇచ్చిన రిమాండ్ రిపోర్టర్ ను పరిశీలిస్తే రౌడీషీటర్ అనే వ్యక్తిని అక్రమంగా లాకప్ లో ఉంచడమే కాకుండా, చిత్రహింసలకు గురిచేసి, చంపేసి కాల్చి బూడిద చేసారని తెలుస్తోందన్నారు. నిందితుడు నాగరాజును అరెస్టు చేసే సమయంలో అధికార పార్టీ నాయకులే ఆందోళనకు దిగడాన్ని బట్టి చూస్తే ఎంతకు బరితెగించారో అర్థమవుతుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడం, పేద బడుగు బలహీన వర్గాలు, దళితులను చంపేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు.

ఇటీవల విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉక్కుద్రవం పడి 20 మంది కార్మికులు చనిపోతే వారికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రశ్నిస్తే, ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతు నొక్కడం సబబు కాదన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు వడదెబ్బతో మృత్యు పడుతున్నారని వారికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

మరోపక్క సహజ వనరుల ను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేటర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రజలను భ్రమలో పెట్టి కడప స్టీల్ ప్లాంట్ నాలుగుసార్లు శంకుస్థాపన చేశారని మరోసారి శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని ఎద్దేవా చేశారు. జొన్నగిరిలో బంగారు గనులు బయటపడితే వాటిని ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారన్నారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలో ఐరన్ కోర్ గనులు బయటపడితే ప్రభుత్వం వినియోగించకుండా జిందాల్ కంపెనీకి కట్టబెట్టడం ఏంటని ప్రశ్నించారు. కేజి బేసిన్ లో గ్యాస్ ను 50 శాతం రాతితో వినియోగిస్తే ప్రజలందరికీ రూ.200 కే సిలిండర్ ఇవ్వచ్చొని కానీ వాటిని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పి.శ్రీనివాసులు, ఎ.రామాంజులు, టి.హరిశర్మ, సుధీర్ కుమార్, వెంకటాద్రి, రామచంద్ర, వెంకటాచలపతి, మురళి, చంద్ర, నాగరాజు, డాక్టర్ చంద్ర, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా..

# ఇషా గ్రామోత్సవం 2026 పోస్టర్ల విడుదల..

## కార్యక్రమంలో హాజరైన బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి,డాక్టర్ ఎన్ సేతు..

## బిజెపి జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి, బర్నేపల్లి రవికుమార్..

మదనపల్లి ,(కింగ్ )



భారతదేశపు అతిపెద్ద గ్రామీణ క్రీడా సంబరాలలో ఒకటైన 18వ ఇషా గ్రామోత్సవం 2026 పోస్టర్లను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు,జిల్లా నాయకత్వం పాల్గొని గ్రామీణ క్రీడలకు తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహ రెడ్డి, విజయభారతి సేతు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బర్నేపల్లె రవికుమార్, డాక్టర్ జి. అజ్మతుల్లా ఖాన్, డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి ఇషా గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ పోటీలు నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామోత్సవం 2026లో వాలీబాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించబడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యువత, క్రీడాకారులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, పాల్గొన్న నాయకులు ఇషా గ్రామోత్సవం పోస్టర్లను ఆవిష్కరించి పోటీల విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలి..

## బి ఎల్ ఓ లు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించాలి..

## వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్. నిస్సార్ అహమ్మద్..

మదనపల్లి ,(కింగ్ )





అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా స్థాయి సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిస్సా ర్ అహమ్మద్, వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి.ఎస్. రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా ఎన్యూమరేషన్ నిర్వహించాల్సి ఉండగా, కొందరు బీఎల్వోలు ప్రజలను సచివాలయాలకు రమ్మని ఒత్తిడి తెస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి పరిస్థితులను నివారించేందుకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించిన సమయంలో తప్పనిసరిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. తద్వారా సర్వే నిజంగా ఇంటి వద్దే జరిగిందని నిర్ధారించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుతం రైతులు, వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ప్రజలకు అనుకూలమైన సమయాల్లోనే ఇంటింటి సర్వే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని కోరారు.వి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల జాబితాల పరిశీలనలో కీలకమైన డెమోగ్రాఫికల్లి సిమిలర్ ఎంట్రీస్ ( డి.ఎస్.ఇ )జాబితాను అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని కోరారు. తద్వారా రాజకీయ పార్టీలు కూడా జాబితాలను పరిశీలించి, నిజమైన ఓటర్ల హక్కులు పరిరక్షించేందుకు సహకరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు గ్రానైట్ మహేశ్ పాల్గొన్నారు.

# ఆకుల వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు..

గాలివీడు ,(కింగ్ )





రాయచోటి నియోజకవర్గం, గాలివీడు పట్టణంలోని గౌతమ్ స్కూల్ సందులో ఆకుల కృష్ణా రెడ్డమ్మ గార్ల నూతన గృహప్రవేశ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులతో ఈ గృహం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సమృద్ధితో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆకుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనిమెలవారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన..

## రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుసుగవాసి ప్రసాద్ బాబు.

రాయచోటి ,(కింగ్ )





రాయచోటి పట్టణం ఎస్ ఆర్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన వివాహ వేడుకలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామం, చింతలయ్యగారిపల్లి గ్రామానికి చెందిన అనిమెల నాగభూషణం కుమార్తె లావణ్య, వెంకట అరుణ్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను సుగవాసి ప్రసాద్ బాబు ఆశీర్వదించారు.వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సుగవాసి ప్రసాద్ బాబుకి ఘన స్వాగతం పలికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, సుఖసంతోషాలు, అన్యోన్యత, ఐశ్వర్యాలు, విజయాలతో వారి దాంపత్య జీవితం చిరకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దీవించారు.

# మదనపల్లి జిల్లా ఆసుపత్రి సమస్యలు తీర్చండి.

# వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ కు విన్నవించిన..

## రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్...

## మదనపల్లి ఆర్టీసీ ఈయూ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి..

## మదనపల్లిలో సత్య కుమార్ పర్యటన..

మదనపల్లి ,(కింగ్ )







అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో గురువారం రాష్ట్ర కుటుంబ ఆరోగ్య,వైద్యవిద్యాశాఖ మంత్రి సత్యకుమార్ పర్యటించారు.ఇందులో భాగంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా)లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితుల గురించి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని,గతంలో దాదాపు 70 మంది వైద్యులు సేవలందించగా,ప్రస్తుతం కేవలం 24 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.దీని వలన మదనపల్లి నియోజకవర్గంతోపాటు,పరిసర గ్రామాల నుంచి చికిత్స కోసం వచ్చే వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రోగులను ఇతర ప్రాంతాలకు రెఫర్ చేసే ఘటనలు అధికంగా జరుగుతున్నాయని,ఐ.సి.యు విభాగం పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని ట్రామాకేర్ సేవలు కూడా ఆశించిన స్థాయిలో లేవన్నారు.ఆసుపత్రిలో పడకలు (బెడ్స్) అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించలేని పరిస్థితి నెలకొందని,ఇంకా పేద ప్రజలకు ఎంతో అవసరమైన మహాప్రస్థానం వాహనం కూడా అందుబాటులో లేకపోవడం వల్ల బాధిత కుటుంబ సభ్యులు మరింత ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.కావున పైసమస్యలను అత్యవసరంగా పరిశీలించి,తగిన సంఖ్యలో వైద్యులను నియమించడం,ఐ.సి.యు మరియు ట్రామాకేర్ సేవలను బలోపేతం చేయడం,అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించడం,మహాప్రస్థానం వాహనాన్ని ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుని మదనపల్లి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా వారు మంత్రికి అందించిన పత్రములో పేర్కొన్నారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పోలీసు శాఖకు స్పెషల్ బ్రాంచ్ కళ్ళు, చెవులు..

# జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ను కలిసిన.

# స్పెషల్ బ్రాంచ్ సిఐ సదాశివయ్య.

మదనపల్లి ,(కింగ్ )



అన్నమయ్య జిల్లా నూతన స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) సీఐగా యు. సదాశివయ్య గురువారం బాధ్యతలు స్వీకరించి, జిల్లా ఎస్పీ దీరజ్ కునుబిల్లిను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్బీ పాత్ర చాలా కీలకమన్నారు. అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, పక్కా ముందస్తు సమాచారంతో నేరాలను అరికట్టాలని నూతన సీఐని ఆదేశించారు. అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కురవంక గ్రామంలో "సర్" ఓటర్ల వెరిఫికేషన్ అవగాహన కార్యక్రమం..

### మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి చొరవ..



మదనపల్లి ,(కింగ్ )
ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వెరిఫికేషన్ ప్రక్రియపై కురవంక గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కొత్త విధానం వల్ల గ్రామ ప్రజలు ఎవరూ అయోమయానికి గురికాకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు భద్రంగా ఉండాలనే ఉద్దేశంతో చలపతి ప్రత్యేకంగా ఒక బృందాన్ని (ప్రతినిధులను) ఏర్పాటు చేశారు.ఇంటింటికీ వెళ్లి ఓట్ల వెరిఫికేషన్ అవగాహనను చలపతి నియమించిన ఈ ప్రత్యేక ప్రతినిధులు ప్రతిరోజూ కురవంక గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్తున్నారు. ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ ) వచ్చే సమయానికి ప్రజలు సిద్ధంగా ఉండేలా, 'సర్' ప్రక్రియలో భాగంగా ఏయే పత్రాలు సమర్పించాలి, ఓటును ఎలా సరిచూసుకోవాలి అనే విషయాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఈ 'డోర్-టు-డోర్' సహాయక చర్యలు చేపట్టారు.మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కొత్తగా ప్రవేశపెట్టిన సర్ ప్రక్రియపై ప్రతి ఓటరుకూ అవగాహన ఉండాలి. గ్రామంలోని ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా సాంకేతిక కారణాల వల్ల ఓటు కోల్పోకూడదనేదే నా తాపత్రయం. అందుకోసమే మా సిబ్బంది నిత్యం మీ ఇళ్లకు వచ్చి ఓట్ల వెరిఫికేషన్ ఫారాల పూర్తిపై సహాయం అందిస్తారు. గ్రామస్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మీ ఓటును సురక్షితం చేసుకోండి."
గ్రామంలో ఓటర్ల హక్కులను కాపాడేందుకు, సరికొత్త సర్ విధానంపై ఇంతలా స్పందించి ఇంటింటికీ సేవలు అందిస్తున్న మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతికి కురవంక గ్రామ ప్రజలు, పెద్దలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన "సర్ " పై జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ టిడిపి నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి

చంద్రగిరి ,(కింగ్ )
2024 ఎన్నికలకు మునుపు ఓటర్ల జాబితాలో భారీగా దొంగ ఓట్లను చేర్చారని






కలెక్టర్ గారికి వినిపించిన సుధా రెడ్డి గత 8 సంవత్సరాలుగా చంద్రగిరి నియోజకవర్గంలోని దొంగ ఓట్లపై పులివర్తి కుటుంబం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పోరాడుతున్నామని సుధా రెడ్డి తెలిపారు. "సర్ " కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పారదర్శకంగా చేయాలని కోరిన సుధా రెడ్డి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో దొంగ ఓట్లు తొలగిపోతాయని కలెక్టర్ వెంకటేశ్వర్ గారు హామీ ఇచ్చారు.

## నేడు పీలేరు నియోజకవర్గంలో పర్యటించనున్న..

### రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.

**విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి..**

**ఏపీ ఎండీసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి వినతి..**

**ఆరు మండలాల్లో వైసిపి ముఖ్య నాయకులతో సమావేశాలు.**

మదనపల్లి ,(కింగ్ )
పీలేరు నియోజకవర్గంలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి శుక్రవారం పర్యటిస్తారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,









ఏపీ ఎండీసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసిపి ముఖ్యనేత హరీష్ రెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ నాయకులతో సర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హాజరుకానున్నారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పీలేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్యనేత, ఏపీఎండీసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు ఇక్బాల్, నల్లారి తిమ్మారెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరుకానున్నారు.ఉదయం 9:30 గంటలకు పీలేరు పట్టణంలోని స్థానిక వి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో కేవీపల్లి, కలికిరి, పీలేరు మండలాలకు చెందిన బిఎల్ఎలు, మండల బూత్ ఇన్చార్జిలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఓట్లను టీడీపీ నాయకులు తొలగించే అవకాశం ఉందని, తమ ఓట్లను కాపాడుకునే విషయమై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు గుర్రంకొండ లోని గోల్డెన్ ప్లాజా కళ్యాణమండపంలో వాల్మీకిపురం,కలకడ, గుర్రంకొండ మండలాలకు చెందిన బిఎల్ఎలు, మండల బూత్ ఇన్చార్జిలు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, జడ్పిటిసి, మాజీ సర్పంచులు, సింగిల్ విండో అధ్యక్షులు, ఎంపీటీసీలతో ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని వైసీపీకి చెందిన ఒక ఓటు కూడా తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించనున్నారు. ఎంపీ మిథున్ రెడ్డి పాల్గొనే ఈ సమావేశాలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, హరీష్ రెడ్డి విన్నవించారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

### యువతే సమాజానికి మార్గదర్శి

**సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం**

**విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపు**

విజయవాడ, ,(కింగ్ )
యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సహాయ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి. రామశివ సూచించారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.వి. రామశివ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. విద్యార్థులు చెడు స్నేహాలు, అనారోగ్యకరమైన అలవాట్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనకు యువతే కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టాఫ్ కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో పరస్పర చర్చలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.







## విశాఖపట్నంలో భారతీయ హెయిర్ & బ్యూటీ రంగానికి కొత్త మైలురాయి

### ఇండియన్ కర్ల్స్ ప్రీమియం సలోన్ ప్రారంభం




విశాఖపట్నం,(కింగ్ )
ప్రీమియం హెయిర్ ఎక్స్‌టెన్షన్స్, హెయిర్ సొల్యూషన్స్ మరియు బ్యూటీ సేవలలో విశ్వసనీయమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందిన ఇండియన్ కర్ల్స్, విశాఖపట్నంలోని ద్వారకానగర్ 1వ లేన్,ూా.ా.చీ. జఙఎ జవత్‌తీవ జశీఎజూశ్రీవ×లో తన నూతన ప్రీమియం హెయిర్ & బ్యూటీ సలోన్‌ను ఘనంగా ప్రారంభించింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ , మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ , ప్రముఖ సినీ నటీమణులు రిద్ధి కుమార్ మరియు బిందు మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొని సలోన్‌ను ప్రారంభించి, ఇండియన్ కర్ల్స్ యాజమాన్యానికి తమ శుభాకాంక్షలు తెలిపారు.





ఆధునిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాల సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందంతో ఈ సలోన్ వినియోగదారులకు అత్యున్నత స్థాయి హెయిర్ మరియు బ్యూటీ సేవలను అందించనుంది.ఇండియన్ కర్ల్స్ ఇప్పటికే ప్రీమియం హెయిర్ ఎక్స్‌టెన్షన్స్, హెయిర్ ట్రాన్స్‌ఫర్మేషన్ మరియు హెయిర్ సొల్యూషన్స్ రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. అదే నాణ్యత, నైపుణ్యం మరియు వ్యక్తిగత శ్రద్ధతో కూడిన సేవలను ఇప్పుడు విశాఖపట్నం ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఇండియన్ కర్ల్స్ వ్యవస్థాపకులు బాలకృష్ణ మాట్లాడుతూ, "ప్రతి వ్యక్తిలోని సహజమైన అందాన్ని మరింత ఆత్మవిశ్వాసంతో వెలికితీయడమే మా లక్ష్యం. విశాఖపట్నంలో మా ప్రీమియం సలోన్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. అత్యున్నత నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని మరింత బలపరచేందుకు మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాము" అని తెలిపారు. ఈ సలోన్‌లో ప్రీమియం హెయిర్ ఎక్స్‌టెన్షన్స్, హెయిర్ స్టైలింగ్, హెయిర్ కలరింగ్, హెయిర్ ట్రాన్స్‌ఫర్మేషన్, హెయిర్ ట్రీట్‌మెంట్స్, బ్రైడల్ హెయిర్ సర్వీసెస్ మరియు ఇతర ప్రత్యేక బ్యూటీ సేవలు అందుబాటులో ఉంటాయి. విశాఖపట్నం ప్రజలందరూ ఇండియన్ కర్ల్స్‌లో అందిస్తున్న అత్యున్నత స్థాయి హెయిర్ మరియు బ్యూటీ సేవలను వినియోగించుకోవాలని సంస్థ ఆహ్వానించింది.

## స్వయం ఉపాధికి రైజ్ స్టార్!

**- విజయవంతంగా శిక్షణ కార్యక్రమాలు**

**- మహిళల సాధికారతకు వడివడిగా ముందడుగులు**

**- రైజ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ఎన్టీఆర్ జిల్లా, ,(కింగ్ )
ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం సందర్శించారు. కేంద్రంలో ప్రారంభమైన హ్యాండ్‌మేడ్ జువెలరీ తయారీ శిక్షణ కార్యక్రమాన్నిపరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి.. వారి అభిరుచులు, లక్ష్యాలను తెలుసుకోవడమే కాకుండా ఉపాధి అవకాశాల గురించి వివరించారు. హరిత అనే మహిళ ఆధ్వర్యంలో 15 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 15 రోజుల పాటు హ్యాండ్‌మేడ్ జువెలరీ తయారీపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పూసలు, అలంకరణ వస్తువులతో ఆకర్షణీయమైన ఆభరణాలను తయారు చేసే విధానాలను శిక్షణలో భాగంగా బోధిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లవచ్చని అన్నారు. స్వయం ఉపాధికి దోహదపడే ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా కుటుంబ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చేతితో తయారుచేసే ఆభరణాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం లేదా ఆన్‌లైన్ వేదికల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా మహిళలు తమలోని సృజనాత్మకతను నైపుణ్యంగా మలుచుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన సూచించారు. రైజ్ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తున్నాయని కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీని సందర్శించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్.

# స్వర్గీయ నాదేళ్ల లక్ష్మి రాజ్యంకు ఘన నివాళులు..

**యూనివర్సిటీ ఛాన్సులర్ డాక్టర్ ఎన్ విజయభాస్కర్ చౌదరితో..**

**మంత్రి సత్య కుమార్ ప్రత్యేకంగా భేటీ..**

**ధైర్యంగా ఉండాలని, యూనివర్సిటీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని..**

**విజయ్ భాస్కర్ చౌదరికి మంత్రి సూచన..**



మదనపల్లి ,(కింగ్ )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ గురువారం మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ చాన్సులర్ డాక్టర్ ఎన్. విజయ్ భాస్కర్ చౌదరి మంత్రి సత్యకుమార్ కు ఘన







స్వాగతం పలికారు. ఇటీవల విజయ్ భాస్కర్ చౌదరి నాదేళ్ల లక్ష్మి రాజ్యం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన లక్ష్మీ రాజ్యం చిత్రపటానికి మంత్రి ఘన నివాళులర్పించారు. విజయ్ భాస్కర్ చౌదరికి నిత్యం తోడుగా ఉంటూ, కుటుంబ అభివృద్ధిని చూసుకుంటూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఆమె లేని లోటు మరచిపోలేమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భార్య మృతితో ఎంతో మనోవేదనకు గురైన విజయ్ భాస్కర్ చౌదరి ధైర్యంగా ఉండాలని,మిట్స్ యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేయాలని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మంత్రి కోరుకున్నారు. అనంతరం మంత్రితో విజయ్ భాస్కర్ చౌదరి పలు విషయాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో నాదేళ్ల ద్వారకనాథ్, డాక్టర్ సి యువరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ప్రతిపాదిత పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**మోడల్ ప్రైమరీ పాఠశాలల అభివృద్ధి పనుల అంచనాలు సత్వరం అందచేయాలి**

**ఆటిజం పిల్లల గుర్తింపు, చికిత్సకు ప్రత్యేక చర్యలు**

**- కలెక్టర్ కీర్తి చేకూరి**




రాజమహేంద్రవరం ,(కింగ్ )

జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేక విద్యా ప్రాజెక్టుల పురోగతిపై గురువారం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "మన బడి ' మన భవిష్యత్" కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన 316 మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో 10 కాంపోనెంట్ల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను (ఎస్టిమేట్లు) వేగవంతంగా సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య కనీసం 60 మంది ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్థానంలో ఇతర ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లేదా అసిస్టెంట్ ఇంజనీర్లను నియమించి ఆయా పనులు అంచనాలు రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా అన్ని ఎస్టిమేట్లను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 83 మోడల్ ప్రైమరీ పాఠశాలలకు సంబంధించి సుమారు రూ.63 లక్షల విలువైన ఎస్టిమేట్లు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించగా, మిగిలిన పాఠశాలలకు సంబంధించిన పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో సమిస్రగూడెం, దేవరపల్లి , ఇన్నీసుపేట ప్రాంతాల్లో రూ.90 లక్షల వ్యయంతో మూడు ఆటిజం కేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు , వాటి పురోగతి పై నివేదిక అందచేయాలని కలెక్టర్ తెలిపారు. ఆటిజం లక్షణాలు ఉన్న చిన్నారులను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స, శిక్షణ అందిస్తే వారి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన విద్య, పునరావాస సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వార్షిక పని ప్రణాళిక మరియు బడ్జెట్ (ఆబ్ల&బీ) కింద జిల్లాకు మంజూరైన రూ.9.80 కోట్ల వ్యయంతో చేపట్టిన 95 పనుల్లో 68 పనులు పూర్తయ్యాయని, 7 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. అవసరం లేని 20 పనులకు కేటాయించిన నిధులను తిరిగి వెనక్కి పంపకుండా ఇతర ప్రాధాన్య పనులకు వినియోగించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పీఎం-శ్రీ (గ్రావీ ాాా=×) ఫేజ్-7 కింద జిల్లాలో రూ.2.93 కోట్ల వ్యయంతో 17 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు సుమారు రూ.50 లక్షల నిధులు ఖర్చు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో ఒక పని పూర్తికాగా, మిగిలిన 16 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని చెప్పారు. పీఎం-శ్రీ పాఠశాలలను ఆదర్శవంతమైన విద్యా సంస్థలుగా తీర్చిదిద్దేందుకు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు.

అదనంగా, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, డిజిటల్ లెర్నింగ్ వనరుల విస్తరణ, విద్యార్థుల హాజరు పెంపు, అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సుభాషిణి , మండల విద్యాశాఖ అధికారులు (వీజూాలు), ఇంజనీరింగ్ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి:

## జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు

ఎఅమలాపురం ,(కింగ్ )



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు డిఆర్ఓ ఛాంబర్ లో వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధులతో ఆయన అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంద న్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోద య్యేలా రాజకీయ పార్టీలు తమ వంతు ప్రోత్సాహాన్ని అందించాలని సూచించా రు.ఎ ప్రతి రాజకీయ పార్టీ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించుకోవాలని, తద్వారా ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు. ఎమార్పులు, చేర్పులపై నిఘా ఉంచాలని, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పులు వంటి అంశాల ను బూత్ స్థాయి అధికారు లు క్షేత్రస్థాయిలో పరిశీలిం చేటప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులు సమ న్వయం చేసుకోవాలని కోరారు.పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు సందే హాలకు డి.ఆర్.ఓ సు బ్బారావు ఈ సందర్భంగా నివృత్తి చేశారు. ఎన్యు మరేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా కచ్చితత్వం తో నిర్వహిం చేందుకు అనుచరులు తీసుకున్నట్లు డిఆర్ఓ వెల్లడించారు

బోగస్ ఓట్ల తొల గింపు, అర్హులైన వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేలా చూడటంలో ఎన్నికల సంఘం నిబంధ నలను కచ్చితంగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశా రు.ఎఈ సమావేశంలో జిల్లాలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యా రు వీరిలో కాంగ్రెస్ పార్టీ తరఫున సంసాని చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ తరఫున బి రామ వర్మ ఎన్నికల విభాగం ఉప తాసిల్దార్ శివరాజ్, సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లావ్యాప్తంగా కొబ్బరి క్వాయర్, అరటి ఫైబర్ ఆక్వారంగ ముడి సరుకు ఆధారంగా పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా అడుగులు వేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి

అమలాపురం ,(కింగ్ )





ఎజిల్లావ్యాప్తంగా కొబ్బరి క్వాయర్, అరటి ఫైబర్ ఆక్వారంగ ముడి సరుకు ఆధారంగా పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా అడుగులు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి ప్రోత్సాహక మండలి సభ్యులను ఆదేశించారు గురువారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా పరిశ్ర మలు ప్రోత్సాహక మండలి సమా వేశంజిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి గారి అధ్యక్షతన 'జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి' సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సమావే శంలో జిల్లాలో పారిశ్రామిక ప్రగతి, నూతన పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల మెరుగుదలే లక్ష్యంగా పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఎఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి మాట్లా డుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతు లను కల్పించడానికి ప్రభు త్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఎప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ & క్లస్టర్ డెవలప్మెంట్, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం అధునాతన సౌకర్యాలతో కూడిన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు, క్లస్టర్ డెవలప్మెం ట్ ప్రోగ్రాం కింద జిల్లాలోని స్థానిక వనరుల ను సద్వినియోగం చేసు కుంటూ పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధిపై ప్రత్యేక కార్యా చరణను రూపొందించాల న్నారు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో 5 నుండి 10 లక్షల వరకు క్లస్టర్ ఏర్పా టుకు ప్రభుత్వం పూర్తి సపోర్టును ఇస్తుందన్నారు అభివృద్ధి పాలసీలపై అవగాహన పెంపొందించా లన్నారు. ఏక గవాక్ష విధా నంలో అను మతులు పెండింగ్ లేదని స్పష్టం చేశారు పరిశ్రమల అభి వృద్ధి పాలసీల ద్వారా ఔత్సా హిక పారిశ్రామిక వేత్తలను అన్ని విధాల ప్రోత్సహించా లన్నారు పరిశ్రమల స్థాపన ను మరిం త సులభతరం చేసేం దుకు అమల్లో ఉన్న ప్రభుత్వ నూతన అభివృద్ధి పాలసీలు, రాయితీలు, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా లభించే అనుమ తులపై పారిశ్రా మికవేత్తలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారుల ను ఆదేశించారు.. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద జిల్లాలో నిర్దేశిం చుకున్న లక్ష్య సాధనలో భాగంగా, విరివిగా ఉపాధి కల్పించే 82 నూతన పారిశ్రా మిక యూనిట్ల సుమారురూ 4 కోట్ల 3 లక్షలతో గత ఏడాది మంజూరు. చేసినట్లు తెలిపారు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కింద జిల్లాలో పరిశ్రమ స్థాపనకు అవ కాశాలు మెండుగా ఉన్నాయని ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకు అధికారులను, పరిశ్రమల శాఖ అధికా రులను జేసీ ఆదే శిం చారు.ఎసూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తమ వ్యాపారాలను అధికారికంగా నమోదు చేసుకునేం దుకు వీలుగా విస్తృతంగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ రెండవ త్రైమా సికశీలో భాగంగా వర్క్‌షాప్ లను జూలై 15 నుండి సెప్టెంబర్ 29 వరకు మండలాల వారిగా నిర్వ హించాల న్నారు. సమాజంలోని అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అం దించే ప్రత్యేక రాయి తీలు, ఆర్థిక ప్రోత్సాహకా లను వారికి సక్రమంగా చేర్చాలని ఎస్సీ ఎస్టీల కేటగిరీ కింద ఆర్ యూని ట్లను సుమారుగా 60 లక్షల 7వేల తో మంజూరు చేయడం జరిగిందన్నారు, పరిశ్రమల స్థాపనలో వారికి ప్రాధాన్యత ఇచ్చి జీవనోపా దులు పెంపొం దించాలని అధికారులకు సూచిం చారు.ఎఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, అరుణ ఎల్ డి ఎం కేశవ్ వర్మ, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ బి రాజేశ్వరి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎం ఎం ఎస్ ఎం ఈ సభ్యురాలు అంబటి భూలక్ష్మి జిల్లా పారిశ్రామికవేత్తల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 27 న కలెక్టరేట్‌లో వికాస కార్యాలయంలో మినీ ఉద్యోగ మేళా

## జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల

**నిరుద్యోగ యువతీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్**

అమలాపురం, ,(కింగ్ )

ఈ నెల 27 వ తేదీ శనివారం నాడు స్థానిక కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మినీ ఉద్యోగ మేళా నిర్వహించబడనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. చెందిన ప్రముఖ ఇసుజు మోటార్స్ కంపెనీకు మరియు టాటా ఎఐఎ ఇన్సూరెన్సు సంబంధించిన ఇంటర్వ్యూలు శనివారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడతాయి. జిల్లాలోని 19 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఇసుజు మోటార్స్ కు (ఎస్ ఎస్ స్సి,ఇంటర్, డిగ్రీ, బి.టెక్ మరియు పీజీ పూర్తి చేసిన,పూర్తి కాకపోయినా) అలాగే 25 సంవత్సరాల పై బడిన వారు టాటా కు తమ బయోడేటాతో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయ్యిన వెంటనే ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలు అందజేయబడతాయని, వెంటనే జాయినింగ్ కూడా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# రాజ్యసభ ఛైర్మన్‌ను కలిసిన చింతకాయల విజయ్

ఢిల్లీ /అనకాపల్లి జిల్లా ,(కింగ్ )




అనకాపల్లి జిల్లా నుంచి రాజ్యసభకు ఎన్నికైన చింతకాయల విజయ్ గురువారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సి.పీ.రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా రాష్ట్రానికి అవసరమైన నిధులు, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 3వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం లక్ష్యం
## డుమా పిడీ శారదాదేవి

రామభద్రపురం,(కింగ్ )
జిల్లాలో ఈ ఏడాది 3వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం లక్ష్యంగా పెట్టుకున్నామని డుమా ప్రాజెక్టు డైరెక్టర్ శారదాదేవి తెలిపారు. మండల పరిధిలోని జుమ్ముపలస గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ ఒక్కరోజే 350 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లాలో 6 నియోజకవర్గాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఎకరాకు 3 సంవత్సరాల్లో రైతుకు లక్షా 50వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ మొక్కల పెంపకంతో పాటు అంతర పంటలు కూడా ఆ పంట పొలాల్లో సాగుచేసుకోవచ్చని తెలిపారు. మామిడి, జీడి, కొబ్బరి, నేరేడు, ఉసిరితోపాటు వెదురు మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ మండలంలో జమ్ము వలసలో 18 ఎకరాల్లో జీడిమామిడి మొక్కల పెంపకానికి 12 మంది రైతులతో చేపట్టామన్నారు.ఈ మొక్కల పెంపకంకు హార్టికల్చర్ ఆఫీసర్ల సహకారం కూడా తీసుకుంటామ ని, వారి సూచనలు, సలహాలతో మొక్కలు ఏపుగా పెరగడానికి అకాశం ఉంటుందన్నారు. అలాగే జిల్లాలో జలధార, జలహారతి కింద చెరువులు, కాల వల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. 95 శాతం పనులు పూర్తయ్యాయని



తెలిపారు. అలాగే గడిచిన మూడు నెలల్లో ఉపాధిహామీ పథకం కింద 2 లక్షల 30 వేల మంది వేతనదారులకు పని కల్పించామని తెలిపారు. 2వేల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించామన్నారు. జిల్లాలో 25 మండలాల్లో టింబర్ ప్లాంటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటిలో భాగంగా కమ్యూనిటీ ల్యాండ్స్ ఎంపిక చేసి ఒక్కొక్క పంచాయతీలో 2వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దీని ద్వారా 12 సంవత్సరాల తరువాత ప్రతి పంచాయతీకి కోటి రూపాయల ఆదాయంవస్తుందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమం రూపొందించారని, దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండలంలో ఒక పం చాయతీ ఎంపిక చేసి టింబర్ ప్లాంటేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, ఏపీవో త్రినాథరావు, ఉపాధిహామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పంటల్లో సాగు మెలకువలు పాటించాలి
## ఏడీ మధుసూదనరావు

రామభద్రపురం,(కింగ్ )
ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతంలో హెచ్చు తగ్గులు ఏర్పడే అవకాశం ఉందని రైతులు పంటల్లో సాగు మెలకువలు పాటించాలని వ్యవసాయ శాఖ ఏడీ మధుసూదనరావు సూచించారు. మండల పరిధిలోని జన్నివలస గ్రామంలో గురువారం ఆత్మా సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ



రసాయన ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు వినియోగించుకోవాలని కోరారు. సేంద్రీయ పంటల సాగుపైనే రైతులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి నిర్మల మాట్లాడుతూ నానో ఎరువులు,జీవన ఎరువులను ప్రోత్సహించాలని సూచించారు. మట్టి నమూనాల సేకరణ, పరీక్షలు చేసి పంటలు సాగుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఏవో అమరశివ, వ్యవసాయ సిబ్బంది వెంకటరమణ,సతీష్,స్వాతి, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు
## -అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు చర్యలు

జి.మాడుగుల ,(కింగ్ )
అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ప్రతాప్ ఆదేశాల మేరకు గురువారం జి.మాడుగుల మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. స్థానిక గాంధీనగరం బాలికల ఆశ్రమ



పాఠశాల , కేజీబీవీ, ఏపీ టీ డబ్ల్యూ పాఠశాల, ఏకలవ్య పాఠశాల, కొక్కిరాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల,బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాల లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇటీవల వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులు స్వగ్రామాల నుంచి తిరిగి రావడం, ప్రస్తుత వాతావరణ మార్పుల వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉండటంతో ముందస్తుగా ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఇందులో భాగంగా బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాలల్లో జ్వరంతో బాధపడుతున్న ఆరుగురు విద్యార్థినులకు ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి, మలేరియా లేదని నిర్ధారించారు. అలాగే గజ్జి, దురద, తలనొప్పితో బాధపడుతున్న మరో 24 మంది విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నడిగట్ల ప్రకాష్, హెల్త్ సూపర్వైజర్ ఆర్.వి.బి. సత్యనారాయణ, ఎం.ఎల్.హెచ్.పి. మధుసూదనరావు, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి లాల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం మత్తు లో ప్రమాదం -ఇరువురికి గాయాలు
## మద్యప్రియులను తాపిస్తు ప్రమాదలకు గురిచేస్తున్న ప్రభుత్వం

చిత్తూరు బ్యూరో ,(కింగ్ )
మద్యం తాగి మైకంలోవాహానాలు నడిపి రోడ్డుపై తూలి పడి ప్రాణాలు మీద తెచ్చుకున్న ఘటన చోటు చేసుకుంది.పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం రహదారిలో మద్యం తాగి మత్తులో పడిపోయిన ఇద్దరు లో ఒకరైన బైరెడ్డిపల్లి మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన జయపాల్ కుమారుడు నరేష్ (35) గాయపడ్డాడు ప్రమాదంలో ఎడమకాలు విరిగి శరీరం మీద పలు చోట్ల రక్తగాయాలు పాలవ్వగా,మరో వ్యక్తికి పాక్షికంగా దెబ్బ తగిలాయి.స్థానికుల సమాచారం మేరకు ఇరువురుని 108 వాహానంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇరువురు మద్యం మత్తు తో తూలి పడుతూ, ద్విచక్ర వాహన ప్రమాదం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నామని ద్యాన కోల్పోయిన మత్తులో ఉన్నారు.గాయాలు పాలైన ఘటనపై సొంత గ్రామ పేరు చెప్పేందుకు కూడా మత్తుతో స్పృహలేదు.ఇలా మద్యం తాగి వాహానాలు నడిపి రోడ్డుపై తూలి పడి ప్రాణాలు మీద తెచ్చుకున్న ఘటన జరిగింది.తాగమని, తాపిస్తు ఇలా ప్రభుత్వం మద్యం ప్రియుల



ప్రాణాలు మీద తెచ్చుకుంటున్నారు.ఏది ఏమైనా మద్యం తాగి వాహానాలు నడిపడం నేరమే, అయినా అధికారులు తాపి స్తున్నారు. ఈ మేరకు గంగవరం మండలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఎముకలు డాక్టరు లేరు.వివరాల కోసం ప్రయత్నించగా సూపరింటెండెంట్ కూడా లేరు.ప్రమాద ఘటనా తరుక్కుమనిపించేలా ఉంది.ఎయన్ఎం లు కాంపోండర్ చికిత్స అందిస్తున్నారు.అంటే ప్రభుత్వ ఆసుపత్రి ఎంత మాత్రం పేద ప్రజలకు అందుబాటులో ఉందో ప్రతి ఒక్కరికి తెలుసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది

# రసాయన రహిత ప్రకృతి వ్యవసాయమే జీవన ఆధారం
### -డీపీఎం లాలం భాస్కర్
## -గొడ్డుబుసులు గ్రామంలో ఘనంగా "రైతన్న మీకోసం" కార్యక్రమం
### -ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకోవడానికి నవధాన్యాల సాగుపై అవగాహన

జి .మాడుగుల ,(కింగ్ )
విషపూరితమైన రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని విడనాడి, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ డీపీఎం లాలం భాస్కర్ పిలుపునిచ్చారు.మండలంలో సింగర్భ పంచాయతీ గొడ్డుబుసులు గ్రామంలో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, రైతులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డీపీఎం లాలం భాస్కర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రైతులు కేవలం అధిక దిగుబడుల కోసమే ఆశపడి విచ్చలవిడిగా రసాయనాలు వాడుతున్నారని, అటువంటి ఆహారం తినడం వల్లే సమాజం అనేక రోగాల బారిన పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య రహిత వాతావరణం, ఆరోగ్యకరమైన సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. రైతు సాధికారిక సంస్థ ద్వారా స్థానిక మహిళా సంఘాలకు, సీఆర్పీలు, ఐసిఆర్పీల చేత నిరంతరం అవగాహన, శిక్షణ కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతులు కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా బహుళ పంటల విధానాన్ని అవలంబించాలని లాలం భాస్కర్ సూచించారు. మన చుట్టూ ప్రకృతి సిద్ధంగా లభించే ఆవు పేడ, ఆవు మూత్రంతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని వివరించారు. పంటలకు ఆశించే చీడపీడల నివారణకు రసాయన మందులు కాకుండా, ప్రకృతిలో దొరికే చేదు ఆకులతో కషాయాలు



తయారు చేసుకుని వాడుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా జూన్ 2026 నుండి జూన్ 2027 వరకు ఖరీఫ్ సీజన్లలో ఎల్ నినో ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండబోతోందని డీపీఎం హెచ్చరించారు. ఈ వాతావరణ మార్పుల వల్ల అనావృష్టి (తీవ్రమైన ఎండలు) లేదా అతివృష్టి (భారీ వర్షాలు) సంభవించి కరువు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ విపత్కర పరిస్థితులను అధిగమించడానికి ప్రతి రైతు తన పొలంలో ముందుగా పిఎండిఎస్ పద్ధతిలో నవధాన్యాల సాగును చేపట్టాలని కోరారు. ప్రధాన పంటలతో పాటు కనీసం ఐదు రకాల దీర్ఘకాలిక పంటలను విత్తన గుళికలుగా మార్చి పొలంలో వేసుకోవడం ద్వారా వాతావరణ మార్పులను తట్టుకుని పంట నష్టాల నుంచి బయటపడవచ్చని లాలం భాస్కర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక విఓ ప్రతినిధులు, సీఆర్పీలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకు 14 బూత్ లు ఏర్పాటు

రామభద్రపురం,(కింగ్ )
మండలంలో ఈ నెల 29న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి 14 బూత్లు ఏర్పాటు చేశామని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిణి లక్ష్మీ తెలిపారు. 0 - 5 వయస్సులోపు 2411 మంది పిల్లలను గుర్తించామని



తెలిపారు. దీని కోసం ఇద్దరు సూపర్వైజర్లు, ఒక మొబైల్ టీము ఏర్పాటు చేశామని, ఆది, సోమ, మంగళవారాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని, దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు

# ఎద్దుల చెరువు దురాక్రమణ
## -పట్టించుకోని అధికారులు

చిత్తూరు బ్యూరో ,(కింగ్ )
పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దులు సంత చెరువు దురాక్రమణ చేసుకుని కొంతమంది వందలాది నివాసాలు నిర్మించు కొన్నారు. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. చెరువు విస్తీర్ణం గతం కంటే కుదింపు దిశగా చేరుకుంది. వర్షం పడితే ఆ నీరు నివాస గృహంలోకి ప్రవేశించి గృహాలు వారు చాలా ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.



ఇంతటి ప్రభుత్వ చెరువును ఇలా పాడై పోతుంటే పట్టించుకునే పలువురు ఆరోపిస్తున్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.